పద్మానగర్ ఫేస్-2 రింగ్‌రోడ్డులో చింతల్ పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పార్టీ శ్రేణులు, సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, సంఘం ప్రతినిధులు

అన్ని సంఘాలు సమాజహితం కోసం పనిచేయాలి

పలు సంఘాల క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్,జనవరి2: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదిగా మంగళవారం కుత్బుల్లాపూర్‌లో ఆయా సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం, యూరోకిడ్స్‌ల నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చింతల్ పద్మశాలీ సంఘం..

కుత్బుల్లాపూర్ చింతల్ పద్మశాలీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను పద్మానగర్ ఫేస్-2 రింగ్‌రోడ్డులో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, కార్యదర్శి సత్తిరెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, చింతల్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ సిలివేరి ఆంజనేయులు, ఎం.జ్ఞానేశ్వర్, జి.సత్యనారాయణ, ఆర్.రాజు, సంతోష్, సత్యనారాయణ, వై.నర్సింహ, వినయ్, బికె లక్ష్మణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం అభినందనీయం..

జగద్గిరిగుట్ట,జనవరి2 : ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సాగడం అభినందనీయమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయం క్యాలెండర్‌ను మంగళవారం కార్పొరేటర్ జగన్‌తో కలసి ఆవిష్కరించారు. సేవాకార్యక్రమాలు, ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యనేతలు పార్థిప్రకాశ్, ప్రవీణ్‌గుప్త, తేరాలశ్రీనివాస్, కైలాసంగుప్త, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్

ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్.ప్రభాకర్‌గౌడ్, భాస్కర్‌రావు తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2

ఎమ్మెల్యే కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, జనవరి 2 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులతో కలిసి వెళ్లి ఆయనను కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సరం (2024) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని దేవుడుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

పరామర్శ..

అల్లాపూర్,జనవరి2: అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్ కు చెందిన నలుగురు యువకులు ఇటీవల సంగారెడ్డి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది, మరో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గాంధీ ఆస్పత్రిలో వారిని పరామర్శించారు.

రింగుబస్తీ రహదారి

పనులు త్వరగా పూర్తిచేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు, కార్యకర్తలు

జగద్గిరిగుట్ట,జనవరి2 : జగద్గిరిగుట్ట డివిజన్ రింగుబస్తీ ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించాలని మంగళవారం నిరసనకు దిగారు. తవ్వి వదిలేయడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. అధికారులను అడిగితే సరైన సమాధానం లేదని విమర్శించారు. ఇకనైనా పనులు జరిగేలా చర్యలు తీసుకుని స్థానికులకు ఇబ్బంది తొలగించాలన్నారు. పనులు ఇలాగే వదిలేస్తే మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామన్నారు. రాములు, ఖాదర్, రాకేశ్, స్థానికులు పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని మహిళ అదృశ్యం

లావణ్య (ఫైల్)

బాలానగర్, జనవరి 2 : మానసిక స్థితి సరిగాలేని ఓ మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ డివిజన్ పరిధి ఫిరోజ్‌గూడలో నివాసముండే రేఖ అలియాస్ లావణ్య (39) ఇంటి వద్దనే ఉంటున్నది. కాగా గత నెల 31వ తేదీన లావణ్య భర్త తన ఇద్దరి కూతుళ్లను తీసుకొని కేక్ కోసం కాగజ్‌నగర్ వెళ్లారు. ఎంతసేపటికీ రాకపోయే సరికి లావణ్య తన పిల్లలను తెచ్చుకుంటానని ఇంట్లో ఉన్న నగదును తీసుకొని మధ్యాహ్నం సమయంలో ఇంటినుంచి బయలుదేరింది. ఆమె ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు బంధువుల వద్ద గాంలిచినా ఫలితం లేకపోవడంతో లావణ్య సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నాడు.

బాచుపల్లి సీఐ బదిలీ

దుండిగల్,జనవరి2: బాచుపల్లి పోలీస్‌స్టేషన్ సీఐ సుమన్‌కుమార్ బదిలీ అయ్యారు. ఆయనను రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జే.ఉపేందర్‌రావును బాచుపల్లి సీఐగా నియమించారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 16మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,జనవరి2: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ, తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. ప్రజాసమస్యలను పరిష్కరించాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంటసర్కిళ్లకు చెందిన ప్రజాప్రతినిధులతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతలు, స్థానికులతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ప్రజలకు అందుబాటులో ఉంటూ..సమస్యలు పరిష్కరిస్తున్నా

కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను కలిసిన కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు

దుండిగల్,జనవరి2: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువజన సంఘాలు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు మంగళవారం శంభీపూర్‌కృష్ణను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలు, కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మేయర్ దంపతులను కలిసిన కార్పొరేటర్లు

దుండిగల్,జనవరి2: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు, అధికారులు మంగళవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను బాచుపల్లి హిల్‌కౌంటీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకేలు అందజేసి, శాలువాతో సత్కరించారు. మేయర్ దంపతులను కలిసిన వారిలో కమిషనర్ రామకృష్ణారావు, వివిధ విభాగాలకు చెందిన అధికారులతో పాటు వివిధ డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్లు. బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు

వృద్ధురాలు అదృశ్యం

సుబ్బులు (ఫైల్)

జగద్గిరిగుట్ట,జనవరి2 : ఇంటినుంచి వెళ్లిన వృద్ధురాలు కనిపించకుండా పోయింది. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు జగద్గిరిగుట్ట రింగుబస్తీకి చెందిన వెంకటేశ్వరరావు ప్రైవేటు ఉద్యోగి. ఇతడి తల్లి సుబ్బులు(75)కి మతిస్థిమితం సరిగాలేదు. ఇంటినుంచి సోమవారం సాయంత్రం బయటకు వెళ్లి తిరిగి రాలేదు.. ఆమె ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా మంగళవారం కేసు నమోదు చేశారు.

దరఖాస్తు కేంద్రంలో

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

దరఖాస్తు కేంద్రంలో ప్రజలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,జనవరి2: ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో ప్రజల సౌకర్యార్థం కార్పొరేటర్ సూచన మేరకు నూతన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దరఖాస్తు కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

క్రీడాకారిణికి అభినందన..

ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి త్రో బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రన్నరప్‌గా నిలిచిన హైదర్‌నగర్ డివిజన్ సెవెన్ హిల్స్ వాసి షేక్ జైనాబ్‌ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు మంగళవారం రాత్రి కాలనీలో అభినందించారు. జైనాబ్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత క్రీడలలో రాణించాలని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

– మియాపూర్, జనవరి 2